# TET_JULY_2024_ 2A _Maths&Science_EM&TM
# 15.10.2024_Morning_Session-1

1. The observer and observee are the same in this method
   1. Introspection Method
   2. Projective techniques
   3. Psychodrama
   4. CAT

   ఈ పద్ధతిలో పరిశీలించేవారు, పరిశీలింపబడే వారు ఒక్కరే
   1. అంతఃపరీక్షణ పద్ధతి
   2. ప్రక్షేపక పద్ధతి
   3. మనోవిక్షిప్తినాటిక
   4. CAT

2. According to Elizabeth Hurlock the puberty period is
   1. 13/14 to 18 years age group
   2. 10/12 to 13/14 years age group
   3. 06 to 10/12 years age group
   4. 02 to 06 years age group

   ఎలిజిబెత్ హర్లాక్ ప్రకారం యౌవనారంభదశ కాలము
   1. 13/14 నుండి 18 సం॥ వరకు
   2. 10/12 నుండి 13/14 సం॥ వరకు
   3. 06 నుండి 10/12 సం॥ వరకు
   4. 02 నుండి 06 సం॥ వరకు

3. According to the study of Seashore the number of words formed in children by the age of 10 years approximately

సీషోర్‌చే చేయబడిన పరిశోధన ప్రకారం 10సం॥ వయసు వచ్చేనాటికి పిల్లలలో ఏర్పడే పదాలు సుమారుగా

1. 30,400
2. 34,400
3. 34,300
4. 33,400

4. In this period 'Hero worship' is high

1. Adolescence stage
2. Late childhood
3. Puberty period
4. Adulthood

'నాయక ఆరాధన భావన' ఎక్కువగా వుండే దశ

1. కౌమారదశ
2. ఉత్తరబాల్యదశ
3. యౌవనారంభదశ
4. వయోజనదశ

5. According to Kohlberg's theory of moral development, at this level, morality tend to be directed by 'punishment and reward'.

1. Pre - conventional level
2. Conventional level
3. Post - conventional level
4. Non - conventional level

కోల్‌బెర్గ్ నైతిక వికాససిద్ధాంతం ప్రకారం 'శిక్ష - బహుమతి' నైతికతను నిర్దేశించే స్థాయి

1. పూర్వసంప్రదాయ స్థాయి
2. సంప్రదాయ స్థాయి
3. ఉత్తర సంప్రదాయ స్థాయి
4. సంప్రదాయేతర స్థాయి

6. One of the following is related to Rationalisation

1. Selective forgetting or forced forgetting
2. Fulfilling the unsatisfied desire in day dreams
3. The grapes that are out of reach are sour
4. Anger towards mother – in – law transfers on to vessels

కింది వాటిలో హేతుకీకరణంకు సంబంధించినది

1. ప్రేరేపిత విస్మృతి లేదా బలవంతపు మతిమరుపు
2. పగటి కలలలో తీరని కోర్కె తీర్చుకోవడం
3. అందని ద్రాక్ష పళ్ళు పుల్లన
4. అత్త మీద కోపం దుత్త మీద చూపించడం

7. ‘A type of attitude that directs a person’s attention towards a subject for an extended period’ is known as

1. Aptitude
2. Learning
3. Memory
4. Interest

‘ఒక విషయంవైపు ఒక వ్యక్తి యొక్క అవధానాన్ని ఎక్కువ కాలం నిలిపే వైఖరి’ని ఇలా చెపుతారు.

1. సహజసామర్థ్యం
2. అభ్యసనం
3. స్మృతి
4. అభిరుచి

8. One of the following is **not** a factor / element mentioned in Emotional intelligence by Golman

1. Self awareness
2. Self regulation
3. Self intelligence
4. Self motivation

కింది వాటిలో గోల్‌మెన్ ఉద్వేగ ప్రజ్ఞలోని విశేషకానికి **సంబంధించనిది**

1. స్వీయ అవగాహన
2. స్వీయ నియంత్రణ
3. స్వీయ ప్రజ్ఞ
4. స్వీయ ప్రేరణ

9. “Culture is the main decider of intelligence”. This statement is attributed to

1. L.L. Thurstone
2. Guilford
3. Howard Gardener
4. Spearman

“ప్రజ్ఞా నిర్ధారణకు సంస్కృతి ప్రధాన కారకం” ఈ ప్రవచనం వీరికి చెందుతుంది.

1. ఎల్.ఎల్. థర్స్టన్
2. గిల్ఫర్డ్
3. హొవార్డ్ గార్డెనర్
4. స్పియర్మన్

10. In this type of leadership, every decision is made by the leader, and the role of group members is very limited

1. Authoritarian
2. Laissez - faire
3. Democratic
4. Social

నిర్ణయాలు నాయకుడు మాత్రమే తీసుకుంటూ సభ్యుల పాత్ర నామమాత్రంగా వుండే నాయకత్వరకం

1. నిర్దేశిత
2. జోక్యరహిత
3. ప్రజాస్వామ్య
4. సాంఘిక

11. "Learning is relatively a permanent change in a behavioural potentiality that occurs as a result of reinforced practice" this definition is given by

1. Dececco & Crawford
2. Kimble
3. Gates
4. Smith

"పునర్బలన అభ్యాస ఫలితంగా జీవి ప్రవర్తనలో లేదా ప్రవర్తనా సామర్ధ్యంలో ఏర్పడే సాపేక్ష శాశ్వతమైన మార్పే అభ్యసనం" అని నిర్వచించినది

1. డెసికో & క్రాఫర్డ్
2. కింబల్
3. గేట్స్
4. స్మిత్

12. When metals are heated they expand. Since iron is a metal, it also expands when heated. The conceptual formula involved in this is

1. General to specific
2. Specific to general
3. Exception
4. Discrimination

లోహాలను వేడిచేస్తే వ్యాకోచం చెందుతాయి. ఇనుము లోహం కాబట్టి అది కూడా వేడిచేస్తే వ్యాకోచం చెందుతుంది.
ఈ వాక్యం ఈ భావనోద్భవసూత్రానికి చెందుతుంది.

1. సాధారణీకరణం నుంచి ప్రత్యేకం
2. ప్రత్యేకం నుంచి సాధారణీకరణం
3. మినహాయింపు
4. విచక్షణ

13. A student completed his homework due to the fear of facing punishment. Here the motivation is

1. Intrinsic motivation
2. Achievement motivation
3. Extrinsic motivation
4. Natural motivation

ఒక విద్యార్థి దండనకు భయపడి ఇంటిపని పూర్తి చేశాడు. ఇందు ఇమిడియున్న ప్రేరణ

1. అంతర్గత ప్రేరణ
2. సాధన ప్రేరణ
3. బహిర్గత ప్రేరణ
4. సహజ ప్రేరణ

14. 'The programmed learning' is the outcome of

1. Classical conditioning
2. Operant conditioning
3. Insightful learning
4. Trial and Error method

'కార్యక్రమయుత అభ్యసనం' దీని ఫలితం

1. శాస్త్రీయ నిబంధనం
2. కార్యసాధక నిబంధనం
3. అంతర్‌దృష్టి అభ్యసనం
4. యత్నదోష పద్ధతి

15. At this stage the typical learning curve becomes parallel to the X - axis

1. Initial spurt
2. Stage of fluctuations
3. Plateau stage
4. Stage after plateau

ఈ దశలో సాధారణ అభ్యసన వక్రరేఖ X - అక్షమునకు సమాంతరముగా ఉంటుంది

1. ప్రారంభ స్ఫూర్తి
2. చాంచల్య దశ
3. పీఠభూమి దశ
4. పీఠభూమి తర్వాత స్ఫూర్తి దశ

16. A student preserved the experimental material after conducting the experiment. It belongs to this domain

1. Psychomotor domain
2. Cognitive domain
3. Affective domain
4. Social domain

ఒక విద్యార్థి ప్రయోగానంతరం ప్రయోగ పరికరాలను భద్రపరిచాడు. ఇది ఏ అభ్యసన రంగం

1. మానసిక చలనాత్మక రంగం
2. జ్ఞాన రంగం
3. భావావేశ రంగం
4. సాంఘిక రంగం

17. One of the following item does not have a significant effect on student learning

1. Attention
2. Gender
3. Interests
4. Social status of peer group

కింది వానిలో ఒక అంశం విద్యార్థుల అభ్యసనమును అంతగా ప్రభావితం చేయదు

1. అవధానం
2. లింగభేదం
3. అభిరుచులు
4. సహవిద్యార్థుల సాంఘిక స్థాయి

18. The ability to hear, interpret, understand and respond to linguistic sound is known as

1. Auditory perception
2. Speech perception
3. Social world perception
4. Visual perception

భాషా సంబంధిత శబ్దాలను విని, వాటిని వాఖ్యానించి, అవగాహన చేసుకొని, ప్రతిస్పందించే సామర్థ్యం

1. శబ్ద ప్రత్యక్షం
2. వాక్ ప్రత్యక్షం / ప్రసంగిక ప్రత్యక్షం
3. సామాజిక ప్రపంచ ప్రత్యక్షం
4. దృశ్య ప్రత్యక్షం

19. If a person who can write with his/her right hand can also write with his/her left hand. The transfer of learning is

1. Positive
2. Negative
3. Zero
4. Bilateral

కుడిచేతితో రాయగలిగిన వ్యక్తి ఎడమచేతితో కూడా రాయగలిగితే అది ఈ రకమైన బదలాయింపు

1. అనుకూల
2. ప్రతికూల
3. శూన్య
4. ద్విపార్శ్వ

20. Factor that enhances memory among the following is

1. Attention
2. Repression
3. Interference
4. Disuse

క్రింది వానిలో స్మృతిని పెంచే కారకం

1. అవధానం
2. దమనం
3. అవరోధం
4. అనుపయోగం

21. “Central Bureau of Educational and Vocational Guidance” is Located at

1. Bengaluru
2. New Delhi
3. Chennai
4. Hyderabad

“సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్” ఇక్కడ కలదు.

1. బెంగళూరు
2. న్యూఢిల్లీ
3. చెన్నై
4. హైద్రాబాద్

22. One of the following counselling is ‘problem centered’

1. Non - Directive
2. Eclectic
3. Directive
4. Self

కింది వానిలో ‘సమస్యా - కేంద్రీకృత మంత్రణం’

1. అనిర్దేశిక
2. శ్రేష్ఠ గ్రహణ
3. నిర్దేశిక
4. స్వీయ

23. The concept of “School Culture” was introduced by

1. Tailer
2. Rubin
3. Parkar
4. Willard Wallar

“పాఠశాల సంస్కృతి” అనే భావనను పరిచయం చేసినది

1. టైలర్
2. రూబిన్
3. పార్కర్
4. విల్లార్డ్ వాలర్

24. A school that has classes of 6th to 8th should work not less than these number of days per year

6 నుండి 8 తరగతులు గల ఒక పాఠశాల సంవత్సరానికి ఇన్ని రోజులకు తగ్గకుండా పనిచేయాలి

1. 200
2. 220
3. 210
4. 180

25. One of the following is not related to ‘Operating System Software’

కింది వానిలో ‘ఆపరేటింగ్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్’ కానిది

1. Windows
2. M.S. Office
3. Linux
4. DOS

26. One of the following is related to 'problem of reading'

1. Dyslexia
2. Dysgraphia
3. Dyscalculia
4. Dysphasia

క్రింది వానిలో 'పఠనపరమైన సమస్యల'కు చెందినది

1. డిస్‌లెక్సియా
2. డిస్‌గ్రాఫియా
3. డిస్‌కాల్క్యులియా
4. డిస్‌ఫేసియా

27. Constitutional amendment to include 'education' to the Common list

'విద్య'ను ఉమ్మడి జాబితాలో చేర్చిన రాజ్యాంగ సవరణ

1. 42
2. 35
3. 41
4. 38

28. As per NCF - 2005 the assessment that should be in class one and two

1. Oral test
2. Written test
3. Reading
4. No tests

NCF – 2005 ప్రకారం ఒకటి, రెండు తరగతులలో ఉండవలసిన మదింపు

1. మౌఖిక పరీక్ష
2. రాత పరీక్ష
3. చదివించడం
4. ఎలాంటి పరీక్ష లేకుండుట

29. The date of approval of RTE - 2009 by the President of India

RTE – 2009 ను భారత రాష్ట్రపతి ఆమోదించిన తేది

1. 26.8.2009
2. 20.8.2009
3. 15.8.2009
4. 31.8.2009

30. As per NEP-2020, from the following year onwards the qualification to become a teacher is 4 year B.Ed or 4 year Integrated Teacher Education Programme (ITEP)

NEP-2020 ప్రకారం, ఈ సంవత్సరం నుండి ఉపాధ్యాయ పోస్టులకు అర్హతగా 4 సం॥ల B.Ed లేదా 4 సం॥ల సమీకృత ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం (ITEP) ను పరిగణిస్తారు.

1. 2025
2. 2030
3. 2032
4. 2035

31. లింగ విభజన విషయంలో సంస్కృతానికీ, ద్రావిడ భాషలకూ మధ్య భేదం ఉంది. సంస్కృతంలో శబ్దం చివరను బట్టి లింగాన్ని నిర్ణయిస్తారు. ఉదాహరణకు సంస్కృతంలో వృక్షః అనే మాటలో చివర విసర్గ ఉంది. ఇది ఆ భాషలో పుంలింగం. తెలుగులో ఆ మాటకు అర్థం చెట్టు. చెట్టు అమహద్వాచకం. మిత్రమ్ అనే మాట సంస్కృతంలో నపుంసకలింగం. తెలుగులో దాని రూపం మిత్రుడు. అది మహద్వాచకం.

పై గద్యం ఆధారంగా సరికానిది

1. మిత్రుడు తెలుగులో మహద్వాచకం. మిత్రమ్ అనే పదం సంస్కృతంలో నపుంసకలింగం.
2. సంస్కృతంలో శబ్దం చివరను బట్టి లింగాన్ని నిర్ణయిస్తారు.
3. సంస్కృతానికీ, ద్రావిడ భాషలకూ లింగ విభజన విషయంలో సారూప్యం లేదు.
4. తెలుగులో చెట్టు మహద్వాచకం. వృక్షః అనే మాట సంస్కృతంలో నపుంసకలింగం.

32. సంఘసంస్కరణోద్యమాన్ని నిర్వహించిన వీరేశలింగం వంటి వారు రచనాశైలి సరళంగా ఉండాలని చెప్తూనే అటు కావ్యభాష, ఇటు వ్యావహారిక భాష కాకుండా రెండింటి మధ్య రాజీగా "సరళ గ్రాంథికాన్ని" రచనలో ప్రవేశపెట్టారు. ఆధునిక భాషలో ఆలోచించి. ఆధునిక భాషా రూపాలకు ప్రాచీన కావ్యభాషా ప్రత్యయాలను తగిలించి దాన్నే సరళగ్రాంథికం అన్నారు.

వీరేశలింగం గారు రచనలో ప్రవేశపెట్టిన భాషా సరళి

1. గ్రాంథికం
2. వ్యావహారికం
3. సరళగ్రాంథికం
4. కావ్యభాష

33. తరువులతిరసఫల భార గురుతఁగాంచు
నింగి వ్రేలుచు నమృత మొసంగు మేఘు
డుద్ధతులు గారు బుధులు సమృద్ధి చేత
జగతి నుపకర్తలకు నిది సహజగుణము.

పై పద్యం ఆధారంగా ఉపకారం చేసేవారికి సహజగుణం

1. అడిగితే లేదనకుండా ఇచ్చి గర్వం పొందడం

2. ఇతరుల అవసరాలు తీర్చి గర్వం పొందడం

3. అందరితో స్నేహంగా ఉండక గర్వం పొందడం

4. నిండుగా సంపదలు ఉన్నా గర్వం పొందక పోవడం

34. ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడ దది యెట్లన్నన్
సర్పంబు పడగ నీడను
గప్ప వసించు విధంబు! గదరా సుమతీ!

పై పద్యం ఆధారంగా ఎప్పుడూ తప్పులు వెదికే మనిషిని కవి దీనితో పోల్చారు

1. నీచునితో

2. పాము పడగనీడతో

3. మూర్ఖునితో

4. మంచివానితో

35. వడ్డాది సుబ్బరాయ కవి రచించిన ప్రబోధ చంద్రోదయం

1. నాటకం

2. ప్రహసనం

3. శతకం

4. చారిత్రక కావ్యం

36. తొలి అచ్చుతెనుగు కావ్యం 'యయాతి చరిత్ర' కర్త

1. ఏనుగుల వీరాస్వామి
2. కోరాడ రామచంద్రశాస్త్రి
3. కందుకూరి రుద్రకవి
4. పొన్నగంటి తెలగనార్యుడు

37. 'సామాజిక స్పృహ' ఇతివృత్తంగా గల పాఠం

1. మాటమహిమ
2. మాణిక్యవీణ
3. సందేశం
4. ఆకుపచ్చశోకం

38. కింది వానిలో 'వచన కవిత' ప్రక్రియలో ఉన్న పాఠ్యాంశాలు

అ. చిరమాలిన్యం

ఆ. అమ్మఒడి

ఇ. మేలుకొలుపు

ఈ. అక్షరం

1. అ, ఆ
2. ఇ, ఈ
3. ఆ, ఈ
4. అ, ఈ

39. ‘నిస్వనము’ పదానికి అర్థం

1. దుఃఖం
2. అనుభవం
3. ధ్వని
4. ప్రకాశం

40. ‘పొలతి, స్త్రీ’ సమానార్థక పదాలుగా గల పదం

1. గుణం
2. స్వభావం
3. నారి
4. విధూతం

41. ‘నిచ్చలు’ పదానికి ప్రకృతి

1. నెత్తావి
2. నిచ్చెన
3. నెచ్చెలి
4. నిత్యం

42. ‘వివరము’ అనుపదానికి నానార్థాలు

1. వివరించు, విశదీకరించు
2. రంధ్రము, వివరణము
3. రంధ్రము, బొరియ
4. రంధ్రము, కాపురము

43. ‘కూసేగాడిద మేసేగాడిదను చెడగొట్టడం’ దీనికి సరిపోయే న్యాయం

1. గార్దభ తండులన్యాయం
2. గార్దభ వ్యాపార న్యాయం
3. అవ్యాపార వ్యాపార న్యాయం
4. వ్యాపార వాణిజ్యన్యాయం

44. “మా ఊరెద్దు మీ ఊరు పోదు. మీ ఊరెద్దు మా ఊరికి రాదు”
ఈ పొడుపుకు విడుపు

1. పడవ
2. మేఘం
3. శకటం
4. చెట్టు

45. చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించిన వ్యక్తిపట్ల కృతజ్ఞత చూపడం, మానవ సంబంధాలను తెలపడం ఉద్దేశంగా గల పాఠం

1. మాప్రయత్నం
2. గోరంతదీపాలు
3. మేలుకొలుపు
4. మేలిమలుపు

46. పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారిగా ఉన్న కవి

1. తిక్కన
2. నన్నయ
3. ఎఱ్ఱన
4. శ్రీనాథుడు

47. ‘నోఁచిన తల్లిదండ్రికిఁ దనూభవుఁ డొక్కఁడె చాలు మేటి చే’
పద్యపాదం ఈ వృత్తానికి చెందినది

1. ఉత్పలమాల
2. చంపకమాల
3. మత్తేభము
4. శార్దూలము

48. ‘తిథి, నక్షత్ర, వార నియమాలు లేకుండా ఇంటికి భోజనానికి వచ్చేవాడు’’
అనే వ్యుత్పత్త్యర్థం గల పదం

1. అతిథి
2. అభ్యాగతుడు
3. బుభుక్షువు
4. నెచ్చెలి

49. సమాసపదం యొక్క అర్థాన్ని చెప్పేది

1. విగ్రహవాక్యం
2. ఉపోత్తమం
3. సంశ్లేషం
4. ఆమ్రేడితం

50. కింది వాటిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| అ. | రోమశుడు | య. | ఎలుక |
| ఆ. | పలితుడు | ర. | గుడ్లగూబ |
| ఇ. | చంద్రకుడు | ల. | పిల్లి |
| ఈ. | పంచవటం | వ. | ఐదు చెట్ల సమూహం |

1. అ-ల, ఆ-య, ఇ-ర, ఈ-వ
2. అ-య, ఆ-ర, ఇ-వ, ఈ-ల
3. అ-వ, ఆ-ల, ఇ-య, ఈ-ర
4. అ-ల, ఆ-య, ఇ-వ, ఈ-ర

51. ఆంజనేయుడు ఈ పర్వతం నుండి సముద్రలంఘనానికి సిద్ధమౌతాడు.

1. చిత్రకూటం
2. మహేంద్రగిరి
3. సువేల పర్వతం
4. ఋష్యమూక పర్వతం

52. ద్రుతప్రకృతికము మీది పరుషములకు ఇవి ఆదేశంగా వస్తాయి

1. సరళాలు
2. అనునాసికాలు
3. అంతస్థాలు
4. ఊష్మాలు

53. “నీవు సకల ధర్మములు తెలిసిన వాడవు.” ఈ వాక్యంలో ‘నీవు’ అనేది

1. ద్వితీయపురుష
2. ప్రథమపురుష
3. ఉత్తమపురుష
4. మధ్యమపురుష

54. చాట్ల శ్రీరాములు దర్శకత్వంలో ఫ్రీజ్ టెక్నిక్ ప్రవేశపెట్టిన నాటకం

1. మరో మొహంజదారో
2. జీవనసమరం
3. ముగింపులేని కథ
4. పడమటిగాలి

55. “సుదతీ నూతన మదనా
మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా”
ఇందులోని అలంకారం

1. ఛేకానుప్రాస
2. యమకము
3. లాటానుప్రాస
4. ముక్తపదగ్రస్తం

56. ‘చికాగోలో స్వామి వివేకానందగారిచే గొప్ప ఉపన్యాసాలు ఇవ్వబడ్డాయి.’
ఈ వాక్యం

1. సంశ్లిష్టవాక్యం
2. కర్మణివాక్యం
3. కర్తరివాక్యం
4. సంయుక్తవాక్యం

57. సోక్రటీస్ కిటికీలో నుంచి బయటికి చూస్తూ కూర్చున్నాడు.
ఈ వాక్యంలో 'లో' అనేది ఏ విభక్తి ప్రత్యయం

1. తృతీయా
2. పంచమీ
3. షష్ఠీ
4. సప్తమీ

58. సంధిలేని చోట స్వరంబు కంటె పరంబయిన స్వరంబునకు

1. టుగాగమంబగు
2. యడాగమంబగు
3. ద్విరుక్తంబగు
4. హ్రస్వంబగు

59. ఛందస్సులో యతి అంటే

1. విరామం
2. గణం
3. ప్రాస
4. గురువు

60. 'బాల్య క్రీడలు' విగ్రహవాక్యం

1. బాలుర యొక్క క్రీడలు
2. బాలలకు క్రీడలు
3. బాల్యమందలి క్రీడలు
4. బాలుర కొరకు క్రీడలు

61. When the Nazis came to power in Germany in 1933, Einstein emigrated to the United States.

If someone has ‘emigrated’, they have:

1. stayed
2. arrived
3. departed
4. remained

62. In 1991 she was presented with the Royal Philharmonic Society’s prestigious soloist of the year Award.

Identify the antonym of ‘prestigious’ in the context of the sentence:

1. extraordinary
2. beautiful
3. pleasant
4. obscure

63. The cake _________ by my grandmother for the family gathering.

Identify the best option that fits the blank.

1. has baked
2. was baked
3. bakes
4. had baked

64. Choose the prefix that means ‘across’ or ‘beyond’

1. inter -
2. trans -
3. anti -
4. auto -

65. The new policy just added fuel to the fire, making the employees even more upset.

Choose the option that gives the meaning of ‘add fuel to the fire’:

1. to help solve a problem
2. to start a fire.
3. to reduce anger.
4. to make a situation worse.

66. Can you look after the kids while I’m out?

Identify what ‘look after’ means in the sentence above:

1. to ignore
2. to care for
3. to leave
4. to complain

67. If a dictionary entry for the word ‘synthesize’ is missing, the word is to be placed between the guide words:

1. System and synergy
2. Synthesizer and symphony.
3. Symphony and synthesizer.
4. Systematic and synonym

68. Identify the sentence that correctly uses commas for direct address:

1. Mark can you help me, with this?
2. Mark, can you help me with this?
3. Mark can you, help me with this?
4. Mark can you help, me with this?

69. Being sick, I went to the doctor.

Identify the transformation for the simple sentence into a compound sentence:

1. I went to the doctor because I was sick.
2. I went to the doctor, and I was sick.
3. I was sick, so I went to the doctor.
4. I was sick, but I went to the doctor.

70. Identify the grammatically correct sentence:

1. It is smith's and Peter's car.
2. It is Smith and Peter's car.
3. It is Smith and Peter car.
4. It is Smith and Peters' car.

71. Choose the sentence that establishes social relationship.

1. Hi, how are you?
2. The capital of France is Paris.
3. She loves painting.
4. Finish your homework.

72. Identify the correct spelling of the word:

1. Pnemonia
2. Pneumonia
3. Pneumnia
4. Pnemonya

73. She said, “I must leave now.”

Choose the correct indirect speech of the sentence:

1. She said that she had to leave then.
2. She said that she must leave now.
3. She said that she must left then.
4. She said that she had to left now.

74. If we let them know, they will be able to do something.

Choose the correct type of conditional sentence:

1. Zero conditional
2. First conditional
3. Second conditional
4. Third conditional

75. Identify the term for a person who is strong advocate of their country:

1. Secularist
2. Super patriot
3. Democrat
4. Globalist

76. Interrogative sentences use the 'do' verb to ________ the subject – verb agreement.

1. ignore
2. change
3. ensure
4. delay

77. Identify the statement that provides a fact:

1. Are you feeling okay?
2. Please hand me the remote.
3. The Earth revolves round the sun.
4. What a beautiful day!

78. The team faced many challenges during the project. ________, they managed to deliver it on time.

Choose the linker that fits the blank.

1. Consequently
2. Similarly
3. Hence
4. Despite

79. Identify the example where the definite article is used before a proper noun only when it is qualified by an adjective.

1. The lion is ferocious
2. The great Sivaji
3. The rose is beautiful
4. The goat was all skin and bones.

80. “You ________ wear a helmet while riding a bike.”

Choose the modal verb to indicate necessity.

1. must
2. would
3. might
4. shall

81. Identify the sentence with the correct use of a coordinating conjunction.

1. I want to go, so am tired.
2. I want to go, and am tired.
3. I want to go, or am tired.
4. I want to go, but I am tired.

82. Choose the sentence that correctly uses a preposition.

1. The cat is under the table.
2. The cat is the table under
3. The cat is under table
4. The cat is under of the table.

83. A notice should end with _________ to provide a formal touch and a point of contact for further communication.

Choose the best option that fits the blank.

1. a list of instructions
2. a brief summary of the notice.
3. a closing remark.
4. the name and designation of the issuer

84. In the structure of a speech, the section where you introduce the topic and outline what you will cover is called _____.

Choose the best option.

1. conclusion
2. body
3. introduction
4. transition

85. Choose the sentence in the past perfect continuous tense.

1. She sang a song
2. They were playing football.
3. He had been studying before the exam started.
4. I will be waiting for you.

86. Choose the correct form of the verb “to go” in the simple past tense.

1. go
2. went
3. gone
4. going

87. You can invite _______ ten people.

Choose the preposition that fits the blank.

1. in light of
2. in charge of
3. up to
4. in exchange for

88. We waited _______ mid night

Choose the option that fits the blank.

1. in front of
2. as soon as
3. prior to
4. up until

89. Reading the following passage.

Caste discrimination remains a social problem in India, with marginalized communities facing prejudice and inequality. Despite legal protections and affirmative action policies, social and economic disparities persist. Efforts to promote social justice and inclusion are ongoing, but deeply ingrained attitudes and practices continue to challenge progress.

Identify the issue faced by marginalized communities in India:

1. economic growth
2. excessive legal protection
3. over-enforcement policies
4. caste discrimination

90. Reading the following passage.

Caste discrimination remains a social problem in India, with marginalized communities facing prejudice and inequality. Despite legal protections and affirmative action policies, social and economic disparities persist. Efforts to promote social justice and inclusion are ongoing, but deeply ingrained attitudes and practices continue to challenge progress.

Efforts to address caste discrimination are hindered by ______ attitudes and practices.

Choose the option that fits the blank.

1. progressive
2. outdated
3. neutral
4. modern

91. Identify False statement

1. In a polygon, the meeting point of a pair of sides is a vertex.
2. The sides of the polygon are line segments.
3. Line segment is a part of a line.
4. A curve is said to be closed, if its ends are disjoined.

సరికాని వాక్యం గుర్తించండి.

1. బహుభుజిలో, ఒక జత భుజాలు కలిసే బిందువు శీర్షం అగును.
2. బహుభుజి యొక్క భుజాలు రేఖాఖండాలు అగును.
3. రేఖా ఖండం, రేఖలో ఒక భాగం.
4. ఒక వక్రం చివరలు కలవకపోతే, దానిని సంవృత వక్రం అంటారు.

92. Roots of the quadratic equation $2x^2-5x+3=0$ are

$2x^2-5x+3=0$ వర్గసమీకరణ మూలాలు

1. $-1, \frac{3}{2}$
2. $-1, \frac{-3}{2}$
3. $1, \frac{-3}{2}$
4. $1, \frac{3}{2}$

93. Slope of the line joining two points (4,k) and (5,–2) is 6. Then the value of k is

(4,k) మరియు (5,–2) బిందువుల గుండా పోయే రేఖ వాలు 6 అయితే k విలువ

1. – 4
2. – 8
3. 3
4. 4

94. Observe the following multiplication

$$\begin{array}{r} AB \\ \times\ 3 \\ \hline CAB \end{array}$$

The values of the letters A, B and C are

కింది గుణకారాన్ని పరిశీలించండి.

$$\begin{array}{r} AB \\ \times\ 3 \\ \hline CAB \end{array}$$

A, B మరియు C అక్షరాల విలువలు

1. A=3, B=5, C=0
2. A=3, B=0, C=1
3. A=0, B=5, C=1
4. A=5, B=0, C=1

95. Which of the following do not indicate the probability of an event?

క్రిందివానిలో ఏది ఒక ఘటన యొక్క సంభావ్యతను సూచించదు?

1. $\frac{3}{4}$
2. 1.75
3. 15.3%
4. 0.999

96. If a line intersects two concentric circles with centre O at A, B, C, D respectively then

O కేంద్రంగా గల రెండు ఏక కేంద్ర వృత్తాలను ఒక రేఖ వరుసగా A, B, C, D ల వద్ద ఖండించినపుడు

1. AB = CD
2. AB > CD
3. AB < CD
4. AB + CD = AD

97. The least number that must be added to 7380 to get a perfect square is

పరిపూర్ణ వర్గం కావడానికి 7380కు కలపవలసిన కనీస సంఖ్య

1. 14
2. 16
3. 18
4. 19

98. If $3^{2x+1} = 2^{x+3}$ then $x =$

$3^{2x+1} = 2^{x+3}$ అయితే $x =$

1. $\dfrac{\log 3 - 3\log 2}{\log 2 - 2\log 3}$
2. $\dfrac{3\log 2 - \log 3}{\log 2 - 2\log 3}$
3. $\dfrac{\log 3 - 3\log 2}{2\log 3 - \log 2}$
4. $\dfrac{3\log 2 - \log 3}{2\log 3 - \log 2}$

99. The value of $\frac{\sin^2 15^0 + \sin^2 75^0}{\tan^2 60^0 + \cot^2 30^0} - \frac{1}{2}\,(\sec 35^0 .\sin 55^0)$ is

$\frac{\sin^2 15^0 + \sin^2 75^0}{\tan^2 60^0 + \cot^2 30^0} - \frac{1}{2}\,(\sec 35^0 .\sin 55^0)$ యొక్క విలువ

1. 0
2. 1
3. $\frac{-1}{2}$
4. $\frac{-1}{3}$

100. Ascending order of $\frac{3}{11}, \frac{8}{5}, \frac{1}{2}$ and $\frac{5}{7}$ is

$\frac{3}{11}, \frac{8}{5}, \frac{1}{2}$ మరియు $\frac{5}{7}$ ల యొక్క ఆరోహణ క్రమం

1. $\frac{1}{2}, \frac{5}{7}, \frac{8}{5}, \frac{3}{11}$
2. $\frac{3}{11}, \frac{8}{5}, \frac{1}{2}, \frac{5}{7}$
3. $\frac{3}{11}, \frac{1}{2}, \frac{5}{7}, \frac{8}{5}$
4. $\frac{1}{2}, \frac{3}{11}, \frac{5}{7}, \frac{8}{5}$

101. If $x^4 + \frac{1}{x^4} = 47$ then $x + \frac{1}{x} =$

$x^4 + \frac{1}{x^4} = 47$ అయితే $x + \frac{1}{x} =$

1. 3
2. 5
3. 7
4. 9

102. The area of the triangle formed by three points (0, 6), (4, 0) and origin is (in sq. units)

మూడు బిందువుల (0, 6), (4, 0) మరియు మూల బిందువులచే ఏర్పడే త్రిభుజ వైశాల్యం (చదరపు యూనిట్లలో)

1. 10
2. 12
3. 14
4. 16

103. The value of $\log_2(\sin 60^0) + \log_2(\cos 60^0) - \log_2(\tan 60^0)$ is

$\log_2(\sin 60^0) + \log_2(\cos 60^0) - \log_2(\tan 60^0)$ యొక్క విలువ

1. 0
2. −1
3. −2
4. −3

104. The volume of the sphere of radius 3.5cm is (in cm$^3$) $\left(take\ \pi = \frac{22}{7}\right)$

3.5 సెం.మీ వ్యాసార్థం కలిగిన గోళం యొక్క ఘనపరిమాణం (ఘ.సెం.మీ.లలో) ( $\pi = \frac{22}{7}$ తీసుకొనుము)

1. $\frac{539}{3}$
2. $\frac{535}{3}$
3. $\frac{625}{3}$
4. $\frac{49}{3}$

105. If $\alpha, \beta, \gamma$ are zeroes of the polynomial $2x^3 - 5x^2 - 4x + 8$ then

$2x^3 - 5x^2 - 4x + 8$ బహుపది శూన్యాలు $\alpha, \beta, \gamma$ అయితే

1. $\alpha + \beta + \gamma = -2, \ \alpha\beta + \beta\gamma + \gamma\alpha = \frac{5}{2}, \quad \alpha\beta\gamma = -4$
2. $\alpha + \beta + \gamma = \frac{5}{2}, \ \alpha\beta + \beta\gamma + \gamma\alpha = -2, \quad \alpha\beta\gamma = -4$
3. $\alpha + \beta + \gamma = \frac{-5}{2}, \ \alpha\beta + \beta\gamma + \gamma\alpha = -4, \ \alpha\beta\gamma = -2$
4. $\alpha + \beta + \gamma = -2, \ \alpha\beta + \beta\gamma + \gamma\alpha = \frac{-5}{2}, \ \alpha\beta\gamma = 4$

106. Which of the following is NOT TRUE

1. Mode is not effected by extreme values.
2. Mean is influenced by the value of every observation in the data.
3. Median is unaffected by extreme values.
4. Range is central tendency value.

క్రింది వానిలో సత్యము కానిది

1. అంత్య విలువల చేత బాహుళకము ప్రభావితం కాదు.
2. దత్తాంశంలోని ప్రతి పరిశీలనాంశ విలువ చేత సగటు ప్రభావితం అవుతుంది.
3. అంత్య విలువల చేత మధ్యగతము ప్రభావితం కాదు.
4. వ్యాప్తి ఒక కేంద్రీయ స్థాన విలువ.

107. The length of diagonal of a square whose perimeter and area are numerically equal is (in cm)

సంఖ్యాపరంగా సమాన చుట్టుకొలత, వైశాల్యములు కలిగిన చతురస్రం యొక్క కర్ణం పొడవు (సెం.మీ.లలో)

1. $4\sqrt{2}$
2. $\sqrt{2}$
3. 0
4. $\sqrt{3}$

108. Sum of first 100 whole numbers

మొదటి 100 పూర్ణాంకాల మొత్తము

1. 5050
2. 5000
3. 4950
4. 4900

109. Curved surface area of a right circular cone with radius 3 cm and height 4 cm is (in sq.cm)

వ్యాసార్థం 3 సెం.మీ, ఎత్తు 4 సెం.మీ. గా గల క్రమ వృత్తాకార శంఖువు వక్రతల వైశాల్యం (చ.సెం.మీ.లలో)

1. $\frac{330}{7}$
2. $\frac{264}{7}$
3. 5
4. $\frac{660}{7}$

110. Chalk contains calcium, carbon and oxygen in the ratio of 10:3:12. In a stick of chalk if 4g of carbon presents then the weight of the chalk is _____ g (approximately)

సుద్ద ముక్కలో కాల్షియం, కార్బన్ మరియు ఆక్సిజన్ 10:3:12 నిష్పత్తిలో ఉంటాయి. ఒక సుద్ద ముక్కలో 4 గ్రా. కార్బన్ ఉంటే సుద్ద ముక్క బరువు ______ గ్రా. (సుమారుగా)

1. 33.3
2. 30.3
3. 29.3
4. 28.3

111. The mean of p, $\frac{1}{P}$ is q then the mean of $p^2, \frac{1}{P^2}$ is

p, $\frac{1}{P}$ యొక్క సగటు q అయిన $p^2, \frac{1}{P^2}$ ల యొక్క సగటు

1. $4q^2$
2. $q^2+1$
3. $2q^2+1$
4. $2q^2-1$

112. If a letter is selected from the word 'COMPUTER' randomly then the probability of getting a vowel is

'COMPUTER' అనే ఆంగ్ల పదము నుండి యాధృచ్ఛికంగా ఒక అక్షరాన్ని ఎన్నుకున్న ఆ అక్షరం అచ్చు అయ్యే సంభావ్యత

1. $\frac{3}{8}$
2. $\frac{3}{4}$
3. $\frac{5}{8}$
4. $\frac{1}{2}$

113. A shop keeper bought 5 articles at ₹4 and sold 4 articles at ₹5. The profit percentage is

ఒక దుకాణదారుడు **5** వస్తువులను **₹4** చొప్పున కొని,
**4** వస్తువులను **₹5** చొప్పున అమ్మితే, అతనికి వచ్చే లాభ శాతం

1. $68\frac{3}{4}$
2. $56\frac{1}{4}$
3. 0
4. 10

114. From the figure, $l // m$ and 'n' is transversal line, then $x + 5y + z + 3° =$
ప్రక్క పటంలో $l // m$ మరియు 'n' తిర్యగ్రేఖ అయిన $x + 5y + z + 3° =$




1. 123°
2. 143°
3. 333°
4. 543°

115. ‘Mathematics is the way in which man’s mind stabilizes in rationalism’ is stated by

1. Aristotle
2. Compte
3. Pierce
4. Lock

‘ హేతువాదంలో మానవుని మేధస్సు స్థిరపడే మార్గం గణితం’ అని చెప్పినవారు

1. అరిస్టాటిల్
2. కాంప్టే
3. పియర్స్
4. లాక్

116. Which one of the following specification does not belong to the objective ‘Application’?

1. Identifies relationships
2. Analyses
3. Suggests new methods
4. Generalises

ఈ క్రింది స్పష్టీకరణాలలో వినియోగ లక్ష్యానికి చెందనిది

1. సన్నిహిత సంబంధాలను గుర్తించును
2. విశ్లేషణ చేయును
3. నూతన పద్ధతులను సూచించును
4. సామాన్యీకరణ చేయును

117. 'The learner uses the probability in his daily life'. This belongs to the following academic standard.

1. Problem-solving
2. Reasoning-proof
3. Connection
4. Communication

'అభ్యాసకుడు సంభావ్యతను తన నిత్యజీవితంలో వినియోగిస్తాడు' అనేది ఈ కింది విద్యా ప్రమాణానికి చెందును.

1. సమస్యా సాధన
2. కారణాలు చెప్పడం - నిరూపణలు చేయడం
3. అనుసంధానం
4. వ్యక్తపరచడం

118. Points to be noted while preparing the annual plan

a) School working days
b) Periods for conducting slip tests
c) Periods for conducting projects

వార్షిక పథకం రూపొందించేటప్పుడు గుర్తుంచుకోవలసిన అంశాలు

a) పాఠశాల పని దినాలు
b) స్లిప్‌టెస్ట్‌ల నిర్వహణకు కావలసిన పీరియడ్లు
c) ప్రాజెక్టుల నిర్వహణకు కావలసిన పీరియడ్లు

1. a, b
2. a, b, c
3. b, c
4. a, c

119. The meaning of Greek word ‘Gradus’

1. Grade
2. Step
3. Progress
4. Marks

‘గ్రాడ్యుస్’ అనే గ్రీకు పదం యొక్క అర్థం

1. గ్రేడ్
2. మెట్టు
3. పురోగతి
4. మార్కులు

120. Steps in problem solving method

A) Identifying the problem
B) Analyzing the problem
C) Sharing the problem
D) Solving the problem

సమస్యా పరిష్కార పద్ధతిలో సోపానాలు

A) సమస్యను గుర్తించడం
B) సమస్యను విశ్లేషించడం
C) సమస్యను పంపిణీ చేయడం
D) సమస్యను సాధించడం

1. A, B, D
2. A, B, C
3. B, C, D
4. A, C, D

121. The resultant of action and reaction forces is [assume each force as ‘F’]

చర్య, ప్రతిచర్య బలాల మధ్య ఫలిత బలం [ఒక్కొక్కబలం ‘F’ అనుకొనుము]

1. 0
2. F
3. 2F
4. −2F

122. The ratio of CGS unit to SI unit of acceleration due to gravity (g) is

గురుత్వ త్వరణపు (g) CGS ప్రమాణానికి, SI ప్రమాణానికి మధ్య నిష్పత్తి

1. 1 : 9.8
2. 9.8 : 1
3. 1 : 100
4. 100 : 1

123. If a ball of mass 500g is dropped from a height of 20m, its kinetic energy just before it reaches the ground is (take $g = 10m/s^2$)

500 గ్రా॥ ద్రవ్యరాశిగల ఒక బంతిని 20మీ ఎత్తు నుండి పడవేయగా, అది భూమిని చేరుకునేటప్పుడు దాని గతిజశక్తి విలువ ( g విలువ 10 మీ/సె$^2$)

1. $10^5$J
2. $10^2$J
3. 0
4. $10^{-5}$J

124. The walls of a hall built for music concerts should

1. Amplify sound
2. absorb sound
3. reflect sound
4. transmit sound

సంగీత కచేరి కొరకు నిర్మించిన హాలు యొక్కగోడలు

1. ధ్వనిని వృద్ధి చేయాలి
2. ధ్వనిని శోషణం చేసుకోవాలి
3. ధ్వనిని పరావర్తనం చెందించాలి
4. ధ్వనిని ప్రసరింపచేయాలి

125. A ray of light passes through an equilateral prism of refractive index $\sqrt{2}$. The angle of minimum deviation is

$\sqrt{2}$ వక్రీభవన గుణకం కలిగిన ఒక సమబాహు పట్టకం గుండా కాంతి ప్రయాణించగా, దాని కనిష్ఠ విచలన కోణం విలువ

1. $30°$
2. $45°$
3. $60°$
4. $90°$

126. 100 resistors each of value $1\Omega$ is connected in parallel. The total resistances of the combination is

ఒక్కొక్కటి $1\Omega$ నిరోధం కలిగిన 100 నిరోధాలను సమాంతరంగా కలిపిన, ఫలిత నిరోధం

1. $\frac{100}{101}\Omega$
2. $\frac{1}{100}\Omega$
3. $100\Omega$
4. $99\Omega$

127. The saturated hydrocarbon from the following

క్రింది వానిలో సంతృప్త హైడ్రోకార్బన్

1. $C_3H_4$
2. $C_5H_{10}$
3. $C_4H_4$
4. $C_3H_8$

128. Suitable method to separate ammonium chloride from the mixture of sodium chloride and ammonium chloride is

1. Deposition
2. Distillation
3. Sublimation
4. Condensation

అమ్మోనియం క్లోరైడ్ మరియు సోడియం క్లోరైడ్‌ల మిశ్రమం నుండి అమ్మోనియం క్లోరైడ్‌ను వేరు చేయుటకు అనుకూల పద్ధతి

1. నిక్షేపణం
2. స్వేదనం
3. ఉత్పతనం
4. ద్రవీభవనం

129. In tincture of iodine solution, the solvent is

1. Iodine
2. Water
3. Alcohol
4. Ammonia

టింక్చర్ అయోడిన్ ద్రావణంలో ద్రావణి

1. అయోడిన్
2. నీరు
3. ఆల్కహాల్
4. అమ్మోనియా

130. In sodium chloride lattice, the number of chloride ions surrounded to sodium ion is

సోడియం క్లోరైడ్ స్ఫటికజాలకంలో ఒక సోడియం అయాన్ చుట్టూ అమరి ఉన్న క్లోరైడ్ అయాన్ల సంఖ్య

1. 1
2. 4
3. 6
4. 8

131. The pure form of carbon is

1. Coal
2. Coke
3. Bitumen
4. Graphite

కార్బన్ యొక్క స్వచ్ఛమైన రూపం

1. నేలబొగ్గు
2. కోక్
3. బిట్యూమిన్
4. గ్రాఫైట్

132. Match the salt in SET-A with its use given in SET-B

| | **SET-A** | | **SET-B** |
|---|---|---|---|
| A) | Bleaching powder | P. | Mild antiseptic |
| B) | Baking soda | Q. | Making toys |
| C) | Washing soda | R. | Oxidizing agent |
| D) | Plaster of paris | S. | Removing hardness of water |

SET-A లో ఇవ్వబడిన లవణమును SET-B లోని దాని ఉపయోగంతో జతపరచండి.

| | **SET-A** | | **SET-B** |
|---|---|---|---|
| A) | విరంజన చూర్ణం | P. | బలహీన ఏంటిసెప్టిక్ |
| B) | వంటసోడా | Q. | బొమ్మల తయారీ |
| C) | వాషింగ్ సోడా | R. | ఆక్సీకరణి |
| D) | ప్లాస్టర్ ఆఫ్ పారిస్ | S. | నీటి కఠినత్వాన్ని తొలగించుట |

1. A-R, B-S, C-Q, D-P
2. A-P, B-R, C-Q, D-S
3. A-R, B-P, C-Q, D-S
4. A-R, B-P, C-S, D-Q

133. Identify the correct statement regarding the fish and its movements

1. The head and middle portion of the fish are smaller than the tail
2. Upward and downward movement of tail makes the jerks and push the body forward
3. The forward movement of fish is helped by the fins of the fail
4. Other fins on the fish body are meant for their self-protection

చేపలు, వాటి కదలికలకు సంబంధించి సరైన వాక్యాన్ని గుర్తించండి.

1. చేప యొక్క తల మరియు మధ్య భాగాలు తోక భాగం కంటే చిన్నవిగా ఉంటాయి
2. తోక భాగం పైకి, క్రిందకు కదలడం కుదుపులను ఏర్పరచి శరీరాన్ని ముందుకు నెట్టుతుంది.
3. చేప ముందుకు కదలడంలో దాని తోకలోని వాజములు సహాయపడతాయి.
4. చేప శరీరంపై ఉన్న ఇతర వాజములు దాని స్వీయ రక్షణ కోసం ఉద్దేశించబడినవి.

134. Match the following

| | | | |
|---|---|---|---|
| A) | Areolar | i) | Trachea and larynx |
| B) | Cartilage | ii) | Below the skin and in between internal organs |
| C) | Ligament | iii) | Around blood vessels and nerves |
| D) | Adipose | iv) | Connects bone with bone |

క్రింది వానిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| A) | ఏరియోలార్ | i) | వాయునాళం మరియు స్వరపేటిక |
| B) | మృదులాస్థి | ii) | చర్మం కింద మరియు శరీర అంతర్భాగాల మధ్య |
| C) | సంధిబంధనం | iii) | రక్తనాళం, నాడీ కణాల చుట్టూ |
| D) | ఎడిపోజ్ | iv) | ఎముకను ఎముకతో కలుపు ప్రదేశం |

1. A-iii, B-iv, C-ii, D-i
2. A-ii, B-i, C-iv, D-iii
3. A-ii, B-i, C-iii, D-iv
4. A-iii, B-i, C-iv, D-ii

135 The non- communicable disease is

1. Tuberculosis
2. Common cold
3. Chicken pox
4. Minimeta

అంటువ్యాధి కానిది

1. క్షయ
2. జలుబు
3. ఆటలమ్మ
4. మినిమెటా

136. In Animal feed the 'concentrates' contains

1. High fibres and low proteins
2. High proteins and low fibres
3. No fibres and high proteins
4. Same quantities of proteins and fibres

పశుగ్రాశంలో 'అధిక గాఢత గల పదార్థాలలో' ఉండేవి

1. ఎక్కువ పీచుపదార్థాలు మరియు తక్కువ ప్రోటీన్‌లు
2. ఎక్కువ ప్రోటీన్‌లు మరియు తక్కువ పీచుపదార్థాలు
3. పీచు పదార్థాలు ఉండవు మరియు అధిక ప్రోటీన్‌లు
4. సమానస్థాయిలో పీచుపదార్థాలు మరియు ప్రోటీన్‌లు ఉంటాయి.

137. A Researcher crossed a pure breed of yellow seed pea plant with a pure breed of green seed pea plant. The percentage of yellow seed pea plants, he will get in F1 and F2 generations respectively are

ఒక పరిశోధకుడు, ఒక శుద్ధ జాతి పసుపు విత్తనాల బఠాణి మొక్కను, మరొక శుద్ధజాతి ఆకుపచ్చ విత్తనాల బఠాణి మొక్కతో సంకరణం చేసాడు. అతను, F1 మరియు F2 తరాలలో పొందే పసుపు విత్తనాల బఠానీ మొక్కల శాతాలు వరుసగా

1. 75%, 25%
2. 25%, 75%
3. 75%, 100%
4. 100%, 75%

138. The incorrect combination from the following is

| | | | |
|---|---|---|---|
| A) | Branchial respiration | - | Fish |
| B) | Pulmonary respiration | - | Insects |
| C) | Cutaneous respiratioin | - | Frog |
| D) | Tracheal respiration | - | Man |

1. A and B
2. B and D
3. A and C
4. B and C

క్రింది వానిలో సరిగా జతచేయబడనిది

| | | | |
|---|---|---|---|
| A) | మొప్పల ద్వారా శ్వాసక్రియ | - | చేప |
| B) | పుపుస శ్వాసక్రియ | - | కీటకాలు |
| C) | చర్మీయ శ్వాసక్రియ | - | కప్ప |
| D) | వాయు నాళ శ్వాసక్రియ | - | మానవుడు |

1. A మరియు B
2. B మరియు D
3. A మరియు C
4. B మరియు C

139. Assertion (A): The pulmonary vein carry oxygenated blood
Reason (R): Pulmonary vein carries blood from body parts to heart.

Choose the correct answer

1. A is correct; R is incorrect
2. A is incorrect; R is correct
3. A and R both are correct; R is correct explanation of A
4. A and R both are correct; R is not correct explanation of A

ప్రకటన (A): పుపుస సిర ఆమ్లజని సహిత రక్తాన్ని సేకరిస్తుంది.
కారణం(R): పుపుస సిర శరీర భాగల నుండి రక్తాన్ని గుండెకి చేర వేస్తుంది.

సరైన సమాధానం ఎంపిక చేయండి.

1. A సత్యం; R అసత్యం
2. A అసత్యం ; R సత్యం
3. A మరియు R రెండూ సత్యం; R, A కి సరైన వివరణ
4. A మరియు R రెండూ సత్యం; R, A కి సరైన వివరణ కాదు

140. The correct statement from the following is

1. In dialysis machine filtration and reabsorptions occur.
2. In the process of dialysis blood is taken out from the vein, cleaned and pumped back to the body through artery.
3. The dialyzing fluid has all components of as plasma of blood.
4. In dialyzing fluid Nitrogenous waste materials are absent.

క్రింది వానిలో సరియైన వాక్యం

1. డయాలసిస్ పరికరంలో వడపోత మరియు పునఃశోషణ జరుగుతాయి.
2. డయాలసిస్ ప్రక్రియలో రక్తాన్ని సిర ద్వార బయటకు తెచ్చి, శుద్ధి చేసి తిరిగి ధమని ద్వారా శరీరంలోకి ఎక్కిస్తారు.
3. డయలైజర్ ద్రావణం, రక్తంలోని ప్లాస్మాలో ఉండే అన్ని అనుఘటకాలను కల్గి ఉంటుంది.
4. డయలైజర్ ద్రావణంలో నత్రజని వ్యర్థాలు ఉండవు.

141. Match the following

| | | | |
|---|---|---|---|
| i) | Diencephalon | a) | Sneezing and Vomiting |
| ii) | Cerebellum | b) | Reasoning and perception |
| iii) | Medulla oblongata | c) | Posture and equilibrium |
| iv) | Cerebrum | d) | Anger and pain |

జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| i) | ద్వారగోర్ధం | a) | తుమ్ము మరియు వాంతి |
| ii) | అనుమస్తిష్కం | b) | కారణాలు వెదకుట మరియు ఊహాశక్తి |
| iii) | మజ్జాముఖం | c) | సమతాస్థితి మరియు కండరాల కదలిక |
| iv) | మస్తిష్కం | d) | కోపం మరియు బాధ |

1. i-b, ii-c, iii-a, iv-d
2. i-d, ii-c, iii-a, iv-b
3. i-b, ii-d, iii-c, iv-a
4. i-d, ii-a, iii-c, iv-b

142. The correct statement about sexual reproduction in flowering plants is

1. The male nuclei fuses with egg cell and forms Endosperm.
2. The male nuclei fuses with secondary nuclei to form Endosperm.
3. The male nuclei fuses with Synergid and forms Endosperm.
4. The male nuclei fuses with Antipodal cells and forms Endosperm.

పుష్పించే మొక్కలలో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించి సరియైన వాక్యం

1. పురుషకేంద్రకం స్త్రీబీజకణంతో కలసి అంకురాచ్ఛదంను ఏర్పరచును.
2. పురుష కేంద్రకం ద్వితీయ కేంద్రకంతో కలసి అంకురచ్ఛదంను ఏర్పరచును.
3. పురుషకేంద్రకం సినర్జిడ్లతో కలసి అంకురచ్ఛదంను ఏర్పరచును.
4. పురుషకేంద్రకం ప్రతిపాదక కణాలతో కలసి అంకురచ్ఛదంను ఏర్పరచును.

143. The trees suggested to plant along the sewage ponds are

1. Neem
2. Subabul
3. Tamarind
4. Eucalyptus

మురుగునీటి చెరువుల వెంబడి పెంచడానికి సూచించిన మొక్కలు

1. వేప
2. సుబాబుల్
3. చింత
4. యూకలిప్టస్

144. The plants and animals in pachamarhi are similar to

A) Lower Eastern ghats

B) Upper Himalayan peaks

C) Lower western ghats

D) Vindhya Sathpura peaks

పచ్‌మర్హి జీవావరణ రిజర్వ్‌లో ఉండే మొక్కలు జంతువులు వీటిని పోలి ఉంటాయి.

A) దిగువ తూర్పుకనుమలు

B) ఎగువ హిమాలయ శిఖరాలు

C) దిగువ పశ్చిమ కనుమలు

D) వింద్యా, సాత్పూరా శిఖరాలు

1. B & C
2. A & D
3. A & B
4. C & D

145. This experiences are at the top of the Edgar dale cone of experiences

1. Direct purposeful experiences
2. Verbal symbols
3. Visual symbols
4. Demonstrations

ఎడ్గార్ డేల్ అనుభవాల శంఖువులో పై భాగంలో ఉండే అనుభవాలు

1. ప్రత్యక్ష ప్రయోజిత అనుభవాలు
2. శాబ్దిక సంకేతాలు
3. దృశ్య సంకేతాలు
4. ప్రదర్శనలు

146. This should not be done while doing physical science experiment

1. Operate electrical appliances with dry hands.
2. Use good quality boiling test tubes for heating
3. Inhale evolved gases directly
4. Avoid parallox errors while taking reading

భౌతిక రసాయనశాస్త్ర ప్రయోగాలు చేయునపుడు చేయకూడనిది

1. పొడి చేతులతో విద్యుత్ పరికరాలను ఉపయోగించాలి.
2. వేడి చేయడానికి నాణ్యమైన మరిగించే పరీక్ష నాళికలను ఉపయోగించాలి.
3. విడుదలైన వాయువులను నేరుగా వాసన చూడాలి.
4. రీడింగులను నమోదు చేయునపుడు పొరలాక్సు దోషాలు నిర్మూలించాలి.

147. While preparing a question paper for 40 marks in physics-chemistry, the total marks to be allocated to the academic standards – appreciation, biodiversity, application to daily life is

భౌతిక-రసాయన శాస్త్రాల్లో 40 మార్కులకు ప్రశ్నాపత్రం రూపొందించేటప్పుడు అభినందన, జీవ వైవిధ్యం, నిత్యజీవిత వినియోగం అనే విద్యా ప్రమాణాలకు కేటాయించవలసిన మొత్తం మార్కులు

1. 16
2. 8
3. 6
4. 4

148. "Describing the process of fractional distillation process with examples" – comes under this learning objective

1. Remembering
2. Understanding
3. Applying
4. Analyzing

"ఆంశిక స్వేదనం అనే ప్రక్రియను ఉదాహరణతో వివరించడం" - అనేది ఈ అభ్యసనా లక్ష్యం క్రిందకు వస్తుంది.

1. జ్ఞప్తికి తెచ్చుకోవడం
2. అవగాహన
3. అన్వయించడం
4. విశ్లేషించడం

149. "Curriculum means all the activities of the children that are carried forward under the direction of the teachers" This definition was given by

1. Crow & Crow
2. Cunningham
3. Peters
4. Spears

"ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక" అని నిర్వచించినది.

1. క్రో & క్రో
2. కన్నింగ్హామ్
3. పీటర్స్
4. స్పియర్స్

150. Incorrect statement regarding multipurpose laboratory

1. A laboratory measuring 47×25 feet is sufficient for 42 students.
2. Benches in the laboratory should be 6×2×2½ feet in size and capable of seating three persons.
3. It should have provision of shelves in the wall to keep reagent bottles.
4. There is no need to have a store room attached to it.

బహుళ ప్రయోజన ప్రయోగశాలకు సంబంధించి సరికాని వాక్యం

1. 42 మంది విద్యార్థులకు 47×25 అడుగుల కొలతలు గల ప్రయోగశాల సరిపోతుంది.
2. ప్రయోగశాలలో ఉండే బల్లలు 6×2×2½ అడుగల కొలతలతో ముగ్గురు కూర్చోడానికి వీలుగా ఉండాలి.
3. దీనిలో రియేజంట్ సీసాలు పెట్టుకోవడానికి గోడలోనే అరల ఏర్పాటు ఉండాలి.
4. దీనికి అనుబంధంగా స్టోర్ రూం ఉండాల్సిన అవసరం లేదు.